మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


- పలు దేశాల్లో నిలిచిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా సేవలు
- మౌత్ ఫ్రెష్నర్ తిని రక్తపు వాంతులు
- నిరంకుశ, సైనిక పాలనకే భారతీయుల మొగ్గు!
- రైలు ప్రయాణికులకు స్విగ్గీ ఫుడ్ డెలివరీ
- క్యాన్సర్ వ్యాధిని నియంత్రించే బియ్యం?

..లోపలి పేజీల్లో



బుధవారం WEDNESDAY 6.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+ 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 251 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

బుధవారం, సూర్యోదయం: 6-31, సూర్యాస్తమయం: 6-24. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి తెల్లవారుజామున 4-13 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ పగలు 2-52 వరకు. వర్జ్యం: రాత్రి 10-16 నుంచి రాత్రి 11-45 వరకు. రాహుకాలం: పగలు 12-27 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-03 నుంచి పగలు 12-51 వరకు. అమృతకాలం: ఉదయం 10-17 నుంచి ఉదయం 11-48 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• లౌకిక కూటమి..



బీఆర్‌ఎస్‌తో ఎన్నికల పొత్తుపై చర్చించేందుకు ఆ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు నివాసానికి వచ్చిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్. చిత్రంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు

# బీఆర్‌ఎస్‌తో బీఎస్పీ పొత్తు

## పాలనకు పాతరేసి నిందలా?

- 3 నెలల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత
- లోక్‌సభ ఎన్నికల్లో విజయం మనదే
- రాష్ట్ర ఆవిర్భావానికి 9 నెలల ముందే 'మిషన్ కాకతీయ'కు అంకురార్పణ
- ఓటమికి కుంగిపోతే రాష్ట్రం వచ్చేదా?
- 8 ఏండ్ల తర్వాత కరెంటు కష్టాలు
- మహబూబ్‌నగర్ నుంచి లోక్‌సభ బరిలో మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ ముఖ్యనేతల సమావేశంలో కేసీఆర్

› 2



బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో మహబూబ్‌నగర్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

"కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి పాత ప్రభుత్వంపై నిందలు వేయడమే లక్ష్యంగా పెట్టుకొన్నది. బీఆర్‌ఎస్ అధికారం చేపట్టే నాటికి ఉన్న ఆర్థిక పరిస్థితిపై నేను ఎవరినీ నిందించలేదు. ఉన్నదానిని మెరుగు పరుచుకున్నాం. గుప్త నిధుల కోసం వెతికే దొంగలే లంకెబిందెల కోసం ఆశపడతారు. కష్టపడే మన స్తత్వం ఉన్నవారు అలవోకగా వచ్చే సంపద కోసం ఆశపడరు. -కేసీఆర్

### కేసీఆర్ నివాసానికి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

- సాదరంగా ఆహ్వానించిన గులాబీ నేతలు
- రాష్ట్ర, దేశ పరిస్థితులపై చర్చ.. సీట్ల సర్దుబాటుపై మరోసారి భేటీ
- సిద్ధాంతపరంగా రెండు పార్టీల మధ్య సారూప్యతలు ఉన్నాయి
- ఇకపై కలిసి పనిచేయాలని స్థూలంగా నిర్ణయానికి వచ్చాం
- బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు వెల్లడి
- దేశాన్ని ఛిన్నాభిన్నం చేసేందుకు, రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర
- ప్రమాదంలో సెక్యులరిజం: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకున్నది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీఎస్పీ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. ఆయనను గులాబీ పార్టీ నేతలు సాదరంగా ఆహ్వానించారు. కేసీఆర్‌తో కలిసి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బృందం అక్కడే భోజనం చేసింది. రాష్ట్ర, దేశ రాజకీయాల గురించి ఇరు పార్టీల నేతలు సుదీర్ఘంగా చర్చించారు. దేశంలో సెక్యులర్ విలువలు క్షీణించడం, దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ బలహీన పడటం, దళిత, నిమ్నవర్గాల అభ్యున్నతి తదితర › 2వ పేజీలో

# డీఎస్సీకి టెట్ గండం

- ఇటీవల డీఎడ్, బీఎడ్ పూర్తిచేసిన వారికిప్పుడు అవకాశాలు గల్లంతు
- గతంలో క్వాలిఫై కానివారికి నోచాన్స్
- అభ్యర్థుల నోట్లో మట్టికొట్టిన సర్కార్
- టెట్ నిర్వహించాలంటూ డిమాండ్లు
- నిరుద్యోగుల ఆందోళన బాట

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): మెగా డీఎస్సీకి పోటీపడతున్న పలువురు అభ్యర్థులకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) గండం పొంచి ఉంది. డీఎస్సీకి ముందు టెట్‌ను నిర్వహించకపోవడంతో టీచర్ కొలువులపై ఆశలు వదులుకునే పరిస్థితి తలెత్తింది. ముఖ్యంగా ఇటీవలే డీఎడ్, బీఎడ్ పూర్తిచేసిన వారు ఈ రెండు కోర్సుల్లో ఫైనల్ ఇయర్‌లో ఉన్నవారు టెట్ లేకపోవడంతో డీఎస్సీకి హాజరయ్యే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఇక గతంలో క్వాలిఫై కాక మరో చాన్స్ కోసం వేచిచూస్తున్న వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పిడుగుపాటులా పరిణమించింది. టెట్ లేకుండా నేరుగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడం వీరికి ఆశనిపాతంగా మారింది. వేలకు వేలు పోసి రాత్రింబవళ్లు డీఎస్సీ కోసం సన్నద్ధమవుతున్న వారిప్పుడు చదువులు పక్కనపెట్టి న్యాయం కోసం రోడ్డెక్కాల్సి వస్తున్నది. రేవంత్‌రెడ్డి సర్కారు అనాలోచిత నిర్ణయంతో వీరంతా రోడ్లమీద మండుటెండల్లో ఆందోళనలు › 11వ పేజీలో

# వ్యాఖ్యలు వాపస్

- కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే ప్రకటన
- కించపరిచే వ్యాఖ్యలపై నేతన్నల ఫైర్
- మహేందర్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్
- పద్మశాలీల నిరసన ఎఫెక్ట్.. రేపు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన రద్దు

నమస్తే ఎఫెక్ట్

సిరిసిల్ల టౌన్/వేములవాడ, మార్చి 5: తాను చేసిన వ్యాఖ్యలు ఓ సామాజికవర్గాన్ని బాధ కలిగించేలా ఉంటే వెనక్కి తీసుకుంటున్నానని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజులుగా సోషల్ మీడియాలో సందర్భోచితంగా మాట్లాడిన › 8వ పేజీలో

• మోదీతో చెయ్యి కలిపి..



హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీకి మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో చేతిలో చేయివేసి స్వాగతం పలుకుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్

# రాహుల్‌కు చెయ్యిచ్చి..



రేవంత్‌రెడ్డి వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీ తీర్థం పుచ్చుకోవడం ఖాయం. మరో ఏక్‌నాథ్ షిండే.. మరో హిమంత బిశ్వ శర్మ ఇక్కడ్నే పుడతడు.. కాంగ్రెస్‌ను బొంద పెడ్తడు. ఆషామాషీగా చెప్తలేను.. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతోనే చెప్తున్నా. మోదీ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనం. ఎన్నికలు ఇంకా రెండు నెలలు లేవు.. మోదీతో భవిష్యత్తులో మీ ఆశీర్వాదం ఉండాలని అంటే అర్థమేంది?

› 3

మా రాహుల్‌గాంధీ తట్ట,పార సర్దుకుంటడు.. వేస్టు కేసు.. గెలిచేది లేదు.. పీకేది లేదు.. మళ్లీ మీరే ప్రధానమంత్రి అని చెప్పినట్టు కాదా? కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎవరైనా మెడకాయ మీద తలకాయ ఉన్నోడు.. మోదీ మళ్లీ ప్రధానిగా ఉండాలని ఎలక్షన్ల ముందు అంటడా?. దీని ఉద్దేశం రాహుల్ గాంధీ వేస్ట్ ఫెలో.. సన్నాసి.. అనే కదా! ఇది దివాలాకోరు రాజకీయం కాదా?. రాష్ట్రంలో కాంగ్రెస్ దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నది. ఆ పార్టీలో ఏం జరుగుతున్నదో ఓసారి ఆలోచించండి. -కేటీఆర్

### ■ అవును.. మోదీ పెద్దన్నే!

మోదీని పెద్దన్నగా పిలువడంలో తప్పేం లేదు. ప్రధాని స్థానంలో ఉన్న వారు పెద్దన్న తరహా పాత్ర పోషిస్తారు. అమెరికాను ఇతర దేశాలు బిగ్ బ్రదర్ అని పిలుస్తాయి. గుజరాత్‌కు మోదీ అనేక ప్రాజెక్టులు మంజూరు చేశారు. ఇదే తరహాలో తెలంగాణకు కూడా మంజూరు చేయాలని కోరాను. బీజేపీ నేతలు తప్పుదోవ పట్టించడం వల్లనే.. మోదీ..జాతీయ కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందని అన్నారు.

-సీఎం రేవంత్‌రెడ్డి

### ■ రేవంత్‌నే అడగాలి

ప్రధాని మోదీని పెద్దన్న అని ఎందుకు సంబోధించారో సీఎం రేవంత్‌రెడ్డినే అడగండి. పెద్దన్న అన్నంత మాత్రాన రెండు పార్టీలు ఒక్కటి కావు. ఎందుకు అలా అన్నారో రేవంత్‌రెడ్డినే అడిగితే బాగుంటుంది. కాంగ్రెస్ అట్టహాసంగా 6 గ్యారెంటీలు ప్రకటించింది.. అమలులో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. గ్యారెంటీలన్నీ ఎప్పటినుంచి అమలు చేస్తారో కచ్చితంగా చెప్పడం లేదు. కాంగ్రెస్ వైఖరిని ఎండగడతాం.

-కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

---

### కర్ణాటకలో నీటి కోసం యుద్ధమే!


- రాష్ట్రంలో తాగునీటికి కటకట
- గొయ్యి తవ్వి దాచుకొనే స్థితి
- గేటెడ్ కమ్యూనిటీల్లో నీటిని వృథా చేస్తే 5 వేల ఫైన్

› 7

### ఐసెట్-2024 నోటిఫికేషన్ విడుదల

- రేపటి నుంచి దరఖాస్తులు
- జూన్ 4, 5 తేదీల్లో పరీక్ష

› 8



### 7న బీజేపీలో చేరుతా

- తృణమూల్ కాంగ్రెస్‌పై పోరాడుతా
- కోల్‌కతా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ వెల్లడి
- హైకోర్టు పదవికి రాజీనామా
- ఎంపీగా పోటీ చేసే అవకాశం

› 7



### భరతమాతను ఆమోదించం

- జై శ్రీరామ్ అనబోం
- భారత్ ఎన్నడూ దేశమే కాదు
- డీఎంకే ఎంపీ రాజా వ్యాఖ్యలు
- అరెస్ట్‌కు బీజేపీ డిమాండ్


› 14



### డీయూ ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

- బాంబే హైకోర్టు కీలక తీర్పు
- అభియోగాలను ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని వెల్లడి
- సుప్రీంకు మహారాష్ట్ర సర్కారు

› 7



### గొర్రెల పంపిణీపై విజి'లెన్స్'

- సమగ్ర విచారణకు సీఎం ఆదేశం
- అమలు తీరుపై అనుమానాలు
- అవినీతి తేలితే ఏసీబీకి అప్పగింత

› 11



నల్లగొండ మండలం కేశరాజుపల్లి గ్రామంలో సాగునీరు లేక ఎండిపోయిన వరి పొలంలో బర్రెలను మేపుతున్న మహిళా రైతు

# కరువు పడగ నీడలో..

- భోరుమంటున్న రైతన్న గుండె చెరువాయే
- ప్రాజెక్టుల నీళ్లు వదలక కళ తప్పిన చెరువులు
- ఆరొందల ఫీట్లకు పడిపోయిన భూగర్భజలాలు
- నీరు లేక నెర్రెలువారుతున్న పంట పొలాలు
- పశువుల మేతకు పచ్చని పైరులు

› 12

### సాగునీరివ్వాలని రైతుల రాస్తారోకో

- కడెంలో 20 రోజులుగా నీళ్లు బంద్
- ఎకరాకు మూడొందలు వసూలు

› 12



### అర్హులందరికీ గృహజ్యోతి ఇవ్వాల్సిందే

- పథకంలో లోపాలను సవరించాలి
- తొలి 200 యూనిట్లు ఉచితం చేయాలి
- 30 లక్షల మందికే అమలు అన్యాయం
- రేషన్‌కార్డులో పేర్లున్నవారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించడం సరికాదు
- సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు లేఖ

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకంలో లక్షలాది అర్హులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. పథకంలోని లోపాలను సరిచేసి, అర్హులందరికీ అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు లేఖ › 11వ పేజీలో

### రోడ్ల రాజకీయం

# రహ'దారి' మళ్లింపు

## నల్లగొండ జిల్లాకే 17 రోడ్లు మంజూరు

- గత ప్రభుత్వం మంజూరు చేసిన 39 రోడ్లు రద్దు
- కొత్తగా రూ.1,097 కోట్లతో 53 రోడ్లు మంజూరు
- వాటిలో 32 రోడ్లు 3 జిల్లాలకే కేటాయింపు



హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రోడ్లపై కూడా రాజకీయం చేస్తున్నది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఆనవాళ్లే లేకుండా చేస్తామని పదే పదే చెప్తున్న రేవంత్ సర్కారు.. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా వదలడంలేదు. కోర్ రోడ్ నెట్‌వర్క్ (సీఆర్‌ఎన్) కింద గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1542.26 కోట్ల విలువైన 39 రోడ్లను ఒక్క కలంపోటుతో రద్దు చేసింది. కొత్తగా రూ.1,097 కోట్లతో 53 రోడ్లను మంజూరు చేసింది. ఈ మేరకు గత నెల 24న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రద్దు చేసిన › 11వ పేజీలో